ఉపకార వేతనాల హార్డ్ కాపీలు సమర్పించాలి

హనుమకొండ చౌరస్తా, జనవరి 3 : బీసీ సంక్షేమ శాఖ పరిధిలోకి వచ్చే ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్సిటీ ఇంజినీరింగ్ నర్సింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీలు 2017-18 నుంచి 2024-25 వరకు పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాల హార్డ్ కాపీలను ఈ నెల 20లోగా కార్యాలయంలో సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి(ఎఫ్ఏసీ) లక్ష్మణ్ కోరారు. స్కాలర్‌షిప్, ట్యూషన్ ఫీజు రాకపోతే పూర్తి బాధ్యత సంబంధిత కాలేజీ యాజమాన్యం వహించాల్సి ఉంటుందని తెలిపారు.

మత్స్యకారుల వలకు చిక్కిన రాకాసి చేప

మత్స్యకారుల వలకు చిక్కిన వింత చేప

కమలాపూర్, జనవరి 3 : మండలంలోని ఉప్పల్ పెద్ద చెరువులో మత్స్యకారుల వలకు రాకాసి చేప చిక్కింది. పెద్ద చెరువులో మత్స్యకారులు పట్టిన చేపలను కాంట్రాక్టర్‌కు అమ్ముతుండగా రాకాసి చేప కనిపించింది. చేప దేహంపై నక్షత్రాకారపు పొలుసు ఉన్నాయి. చేప కళ్లు పైభాగంలో ఉండగా కింది భాగంలో నోరు ఉన్నది. వింతైన చేప చిక్కడంతో మత్స్యకారులు ఆసక్తిగా తిలకించారు.

కలెక్టర్ పాత క్యాంప్ ఆఫీసు పరిశీలన

హనుమకొండ, జనవరి 3 : సుబేదారిలోని కలెక్టర్ పాత క్యాంప్ కార్యాలయాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు. ఇటీవల కొత్తగా కట్టించిన ఇంట్లోకి కలెక్టర్ వెళ్లిన నేపథ్యంలో ఖాళీగా ఉన్న క్యాంపు కార్యాలయాన్ని వారు పరిశీలించారు. దీన్ని హెరిటేజ్ భవనంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో కుడాకు అప్పగించినట్లు తెలిసింది. భవనానికి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావడానికి గల అవకాశాలపై వారరు అధికారులతో చర్చించారు. కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలి'

హనుమకొండ చౌరస్తా, జనవరి 3 : రాష్ట్రంలోని వర్సిటీల్లో 20 ఏళ్లకు పైగా పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని కేయూ కాంట్రాక్ట్ అధ్యాపక సంఘం కోఆర్డినేషన్ నేతలు సతీశ్, మాదాసి కనకయ్య, జూల సత్య, సాదు రాజేశ్ డిమాండ్ చేశారు. కేయూలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చిన ఉన్నత విద్యామండలి చైర్మన్ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రఘువర్ధన్‌రెడ్డి, సూర్యనారాయణ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, చందులాల్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సావిత్రీబాయి ఆశయ సాధనకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- ఘనంగా పూలే జయంతి వేడుకలు

హనుమకొండ : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్ ప్రావీణ్య

పరకాల : సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

పరకాల, జనవరి 3 : మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు చిన్నారులకు నామకరణం చేశారు. విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులతో పాటు టీచర్లను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ విద్యతోనే స్త్రీకి విముక్తి కలుగుతుందని భావించి మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తి సావిత్రీబాయి పూలే అని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారంటే ఆనాడు ఆమె స్త్రీ విద్య కోసం చేసిన కృషి ఫలితమేనన్నారు. బహుజనులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని, అప్పుడే లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. పూలే జీవితం ఎందరికో ఆదర్శమని, ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి

నమస్తే నెట్‌వర్క్ : బడుగుల చదువుల తల్లి సావిత్రీబాయి పూలే అని బీఆర్ఎస్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అన్నారు. బాల సముద్రంలోని పార్టీ కార్యాలయంలో సావిత్రీబాయి జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, హనుమకొండ ఆర్డీవో రమేశ్ రాథోడ్, డీఈవో వాసంతి పాల్గొన్నారు. సుబేదారిలోని రెడ్‌క్రాస్‌లో పాలకవర్గ సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్‌రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ మాగంటి శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ పాల్గొన్నారు. మహిళల హక్కుల కోసం పూలే నిరంతరం పోరాడారని కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. హనుమకొండలోని బీసీ భవన్‌లో సావిత్రీబాయి జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అడ్వకేట్ బండా వివేకానంద, గంగపురం వేణుమాధవ్, గుళ్లపల్లి చిరంజీవరావు, రాజు, సంయుక్త, గడ్డం భాస్కర్, దినేశ్, డాక్టర్ రాజేంద్రకుమార్, రవి, నాగరాజు, శివ, సరళ, సమత, వైష్ణవి, ప్రత్యూష పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్రం ఆవరణలోని పూలే విగ్రహానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి పాల్గొన్నారు. అలాగే, విశ్వవిద్యాలయ మహిళా అధ్యయన కేంద్రం, బీసీ సెల్ సంయుక్త నిర్వహణలో కేంద్ర సంచాలకులు దీపాజ్యోతి అధ్యక్షతన నిర్వహించిన 'మహిళా అధ్యాపకుల దినోత్సవం'లో వీసీ మాట్లాడారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పాలక మండలి సభ్యులు సురేశ్‌లాల్, రమ, చిర్రా రాజు, స్వర్ణలత, శ్రీలత, బీసీ సెల్ సంచాలకులు ఆకుతోట శ్రీనివాసులు పాల్గొన్నారు. నిట్‌లో డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే జయంతి, వర్ధంతి అధికారంగా నిట్‌లో జరుగుతుందని చెప్పారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్‌వీ ఉమమహేశ్, డీన్స్, అధికారులు రాంచందర్, కుమారస్వామి, సాంబయ్య, బొట్టు శ్రీను, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల చేరాలు, మండలాధ్యక్షుడు అంబాల ఆర్యరాజ్, నాయకులు అంబాల సుమన్, శనిగరం వెంకటేశ్ పాల్గొన్నారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్, కమలాపూర్, గూడూరు, అంబాల, శనిగరం, మర్రిపల్లిగూడెం తదితర గ్రామాలతో పాటు ఎంజేపీ బాలుర, ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐనవోలు మండలంలోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాజీపేటలో కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన, ఆర్ఆర్ నగర్‌లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో, రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్‌లో తెలంగాణ రైల్వే ఎంప్లాయీస్ జాక్ ఆధ్వర్యంలో, రైల్వే క్రూ లాబీ ఆవరణలో రన్నింగ్ బ్రాంచ్ వైస్ చైర్మన్ రేవతి, విజయకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో అగ్రికల్చర్ ఏఈవో రజిత, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రైల్వే ఓబీసీ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు రేండ్ల రమేశ్, జాక్ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చీఫ్ క్రూ కంట్రోలర్ మౌల షరీఫ్, ఓబీసీ నాయకులు సుదర్శన్‌రావు, రాజు, అనిల్, పావని, రాధిక, తెలంగాణ రైల్వే ఎంప్లాయీస్ చైర్మన్ కొంద్ర నర్సింగరావు, కోశాధికారి చింత తిరుపతి, కో కన్వీనర్లు భాస్కర్, సురేశ్ కుమార్, ప్రవీణ్, రాసమల్ల కుమార్, రాజమణి, పోగుల జ్యోతి పాల్గొన్నారు. ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కేక్ కట్ చేస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

సీపీ ఆఫీస్‌లో న్యూ ఇయర్ వేడుకలు

సుబేదారి, జనవరి 3 : హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సీపీ అంబర్ కిశోర్ ఝా కేక్ చేసి పోలీసు అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీపీ రవీంద్ర రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ మనన్‌భట్, అదనపు డీసీపీలు రవి, సురేశ్ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

కమలాపూర్, జనవరి 3 : మండలంలోని లక్ష్మీపూర్ శివారులో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసినట్లు సీఐ హరికృష్ణ శుక్రవారం తెలిపారు. పక్కా సమాచారం మేరకు దాడి చేసి లక్కం రాజేందర్, గట్ల మల్లేశం, బోయిని రాజేశ్, ఆవునూరి రాజ్‌కుమార్, బండి కుమారస్వామి, బొమ్మకంటి సుధీర్, అవనిగంటి హిమావంత్‌ను పట్టుకున్నట్లు చెప్పారు. వారి నుంచి రూ. 54,400 నగదు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

గుట్కా, అంబర్ ప్యాకెట్ల పట్టివేత

కాజీపేట, జనవరి 3 : పట్టణంలో గుట్కా, అంబర్ అమ్ముతున్న ఇద్దరిని, చైనా మాంజా విక్రయిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో ఎస్సై శివకృష్ణ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నద్దునూరి ఎల్లాస్వామి, ఎండీ అక్బర్ వద్ద గుట్కా, అంబర్ ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎస్సై నవీన్ కుమార్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా చైనా మాంజా అమ్ముతున్న సింగారపు అరవింద్, ఎండీ ఐషీక్, మంద శ్రీనాథ్, ఎండీ సాల్మన్‌ను పట్టుకున్నారు. వారి నుంచి రూ.2,30,000 విలువైన చైనా మాంజా బండిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న అదనపు డీసీపీ రవి

పోలీసులకు పునశ్చరణ తరగతులు

మడికొండ, జనవరి 3 : మడికొండలోని నగర పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీసు అధికారులు, సిబ్బందికి రెండు రోజుల పాటు నిర్వహించే పునశ్చరణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అదనపు డీసీపీ రవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. శారీరక వ్యాయామంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు చేపట్టాల్సిన విధులపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీటీసీ వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, మంగీలాల్, ఆర్ఐ ఉదయభాస్కర్, సబ్ ఇన్‌స్పెక్టర్ లలిత పాల్గొన్నారు.

ఎంపీడీవో ఆఫీసులో సామాజిక తనిఖీ సభ

ఆత్మకూరు, జనవరి 3 : మండలంలోని 16 గ్రామాల్లో సామాజిక తనిఖీ సభలు నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఓపెన్ ఫోరంలో గ్రామ పంచాయతీల వారీగా ఆక్షేపించిన అభ్యంతరాలను పరిష్కరించారు. టీఏల నుంచి రూ.2వేలు, ఈసీ రూ.2వేలు, ఎఫ్ఏలు రూ.500, కూలీల నుంచి రూ.11,939 మొత్తం రూ.16,439 రికవరీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ మేన శ్రీను, ప్రత్యేక అధికారి రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పుష్పలత, నరసింహారెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీటీసీ శ్రీధర్, ఏపీవో రాజిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

వేలేరు, జనవరి 3 : కెనరా రోబోకో ఫౌండేషన్ సభ్యులు రఘు, మమత సహకారంతో వేలేరు, పీచర, మల్లికుదుర్ల, ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో 6,7,8వ తరగతి చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు మాజీ మంత్రి గుండె విజయ రామారావు శుక్రవారం ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు రాజుయాదవ్, చిల్పూర్ మండలాధ్యక్షుడు గంటి ఉపేందర్ యాదవ్, రాజిరెడ్డి, బాలె వెంకటేశ్వర్లు, సురేశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న హమాలీ కార్మికుల సమ్మె

పరకాల : మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీ కార్మికులు

పరకాల/హనుమకొండ, జనవరి 3 : హమాలీ రేట్లను పెంచాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతున్నది. పరకాలలో మూడో రోజు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు మయ్య శంకర్ మాట్లాడుతూ.. పెంచిన హమాలీ రేట్లను అమలు చేస్తూ జీవో జారీ చేసేంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో హమాలీలు మచ్చ సందీప్, బొచ్చు కృష్ణ, మహేందర్ పాల్గొన్నారు. హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ.. ఒప్పందం కుదుర్చుకొని నాలుగు నెలలు దాటుతున్నా అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటిని ప్రశ్నించారు. కార్మికులకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించకపోతే సమ్మె అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. కూటు అధ్యక్షుడు కుక్కల మల్లయ్య, కునుకుల భిక్షపతి, కన్నెబోయిన కుమార్‌యాదవ్, బోయిన సమ్మయ్య, ఆకుల సుధాకర్, బోయిని కట్టయ్య పాల్గొన్నారు.

బల్దియా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

వరంగల్, జనవరి 3 : గ్రేటర్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, టీఎంపీఆర్ఎస్, టీఎంఈడబ్ల్యుఏ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. హక్కులు సాధించే వరకూ ఉద్యమం చేస్తామన్నారు. అనంతరం సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్‌కు వినతిపత్రం అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 3 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల నేపథ్యంలో ఆర్‌సీ సబ్ స్టేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ, బ్యాంక్ కాలనీ, చైతన్యపురి ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

మల్సూర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

ఉమ్మడి జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మల్సూర్

హనుమకొండ చౌరస్తా, జనవరి 3 : ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మల్సూర్ ఎన్నికయ్యారు. హనుమకొండలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో టీఎన్జీవో కోశాధికారి కోల రాజేశ్‌కుమార్‌గౌడ్ సమక్షంలో జరిగిన ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా సుతారి నిఖిల్, ఉపాధ్యక్షులుగా పద్మారావు, చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా సమ్మక్క, కోశాధికారిగా సత్యప్రకాశ్, ప్రచార కార్యదర్శిగా కొండయ్య, ఈసీ మెంబర్లుగా చిన్నబాబు, అనిత, కృష్ణ, లక్ష్మీనారాయణ, ఈశ్వర్, ప్రదీప్ ఎన్నికయ్యారు. డిప్యూటీ లైబ్రేరియన్ కరుణకుమారి పాల్గొన్నారు.

ఫిల్టర్‌బెడ్ మరమ్మతులు త్వరగా చేపట్టాలి

ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌ను తనిఖీ చేసిన మేయర్ సుధారాణి

నీటి నాణ్యత పరిశీలిస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, జనవరి 3 : ఫిల్టర్‌బెడ్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని మేయర్ సుధారాణి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం దేశాయిపేటలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌ను ఆమె తనిఖీ చేశారు. తాగునీటి శుద్ధీకరణ ప్రక్రియ, నీటి నాణ్యత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిల్టర్ బెడ్ మరమ్మతుల కోసం చేపట్టాల్సిన పనుల టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, డీఈ రంగనాథ్ పాల్గొన్నారు.


వరదారెడ్డిని సన్మానిస్తున్న టీపీజేఎంఏ సభ్యులు

అట్టహాసంగా క్రికెట్ పోటీలు ప్రారంభం

హసన్‌పర్తి, జనవరి 3 : తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ (టీపీజేఎంఏ) అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కళాశాలల కరస్పాండెంట్లకు అనంతసాగర్ శివారులోని ఎస్సార్ యూనివర్సిటీలో ఆవరణలో శుక్రవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలు 3 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు టీపీజేఎంఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. పోటీలను హనుమకొండ, వరంగల్ డీఐఈవోలు శ్రీధర్, గోపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి, సభ్యులు కుమార్, రాజు, అశోక్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

హనుమకొండ చౌరస్తా, జనవరి 3 : రెడ్డికాలనీ ప్రోగ్రెస్ స్కూల్‌లో డీటీవో వేణుగోపాల్, స్కూల్ బస్సుల అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వరూపారెడ్డి ఆధ్వర్యంలో ఎంవీఐ కిశోర్‌బాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం మల్లాడి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ మల్లాడి ఆశిశ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు ముదిరి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శ్రావ్య, ఉదయ్ పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీలో పవర్ సేవింగ్‌పై అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జ్యోతి

హనుమకొండ చౌరస్తా, జనవరి 3 : సుబేదారిలోని ఆర్ట్స్ కాలేజీలో శుక్రవారం ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో కరెంటు ఆదాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ.. పవర్ సేవింగ్ విషయంలో ప్రతిఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈసీఐఎల్ సంస్థ అధికారి మల్లేశం మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న పవర్ వినియోగాన్ని ఏ విధంగా తగ్గించుకోవాలి.. ఉన్న వనరులను ఏ విధంగా కాపాడుకోవాలన్న ఆలోచన విధానంతో ప్రతి విద్యార్థి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగం అధ్యక్షురాలు వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు.

డీఎస్పీ జిల్లా కార్యదర్శిగా కుమారస్వామి

ధర్మసాగర్, జనవరి 3 : ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన మాదాసి కుమారస్వామిని నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు మంద రమేశ్ శుక్రవారం పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

అందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

గిలాఫ్ అందజేస్తున్న వినయ్ భాస్కర్

హనుమకొండ, జనవరి 3 : సర్వ మానవాళి సుఖ సంతోషాలతో జీవించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆకాంక్షించారు. శుక్రవారం బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ రహ్మతుల్లా అలయ్ దర్గాకు గిలాఫ్ సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిలాఫ్ ప్రతీ ఏటా పంపేంచేదని, ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నయీముద్దీన్, ఎండీ పాషా, అన్వర్ అలీ, ఎండీ అష్జల్, ఎండీ ఇస్మాయిల్, ఎండీ సిరాజ్, వరంగల్ పశ్చిమ నియోజవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

కాజీపేట : పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మేకల రాజారత్నం కుమారుడు, ఆటో యూనియన్ నాయకుడు మేకల రవీందర్‌ను దాస్యం పరామర్శించారు. అలాగే అదే కుటుంబ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మేకల ఉపేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేశ్, గబ్బెట శ్రీనివాస్, ఎండీ అష్జల్, వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

చల్లా ధర్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజ